The NSS Volunteers of Usharama College, conducted a “HELMET AWARENESS RALLY” on 26th July, 2024 at 10.00 a.m. The objective of the campaign is to create awareness on the need to wear helmets. Nearly sixty students actively participated in the campaign. Even after the compulsory helmet rule enforcement our few fellow citizens choose not to wear helmets. Our students took a pro-active effort to reach out to two wheeler riders and create awareness to start wearing helmets immediately without any delay. The rally ended successfully with the students returning to the College Campus. Refreshments were provided to the participants and the faculty members who actively took part in the rally.












ఆంధ్రప్రభ

# హెల్మెట్‌తోనే ప్రాణరక్షణ

- ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకేఎస్ వి ప్రసాద్




**ఉంగుటూరు,జూలై 26 (ప్రభన్యూస్):**–హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాద సమయాల్లో ప్రాణరక్షగా ఉంటుందని ఉషారామ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవికెఎస్‌వి ప్రసాద్ తెలిపారు. హెల్మెట్ వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలు వివరిస్తూ తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శుక్రవారం కళాశాల నుంచి పొట్టిపాడు వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని లాంఛనంగా ప్రారంభించిన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. అదే వారికి వ్యక్తిగత భద్రత కలిగిస్తుందని,అనుకోకుండా ప్రమాదాలు జరిగినప్పుడు రక్షణ కవచంలా దోహదపడుతుందని పేర్కొన్నారు. ఆగస్టు 1వ తేదీ నుంచి ప్రభుత్వం హెల్మెట్ వాడకం తప్పని సరి చేసిందని, ప్రభుత్వ సూచనను మనం అందరం పాటించి సురక్షిత ప్రయాణానికి శ్రీకారం చుట్టాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వీరవల్లి శ్రీహరిబాబు,ఎం.భాను,100 మంది విద్యార్థినీ ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోండి : ప్రిన్సిపాల్ డా ప్రసాద్

ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో హెల్మెట్ భద్రత పై అవగాహన ర్యాలీ




**ఉంగుటూరు, ఉదయతార :** ఉంగుటూరు మండలం, తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శుక్రవారం హెల్మెట్ ధరించటం వల్ల ఉపయోగాలపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ కళాశాల నుండి పొట్టిపాడు గ్రామం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా జి వి కె ఎస్ వి ప్రసాద్ మాట్లాడుతూ ద్విచక్రవాహన దారులు హెల్మెట్ ధరించడం మీ వ్యక్తిగత భద్రతకు ప్రధాన కారణమన్నారు. విద్యార్థులు కళాశాల నుండి పొట్టిపాడు గ్రామం వరకు ర్యాలీ ని నిర్వహించి ,వాహన దారులకు హెల్మెట్ ధరించడం పట్ల ఉపయోగాలను విద్యార్థులు వివరించారు. ఆగస్టు1 వ తేదీ నుంచి హెల్మెట్ ధరించటం తప్పనిసరి యని సూచించారు. అంతే కాకుండా రూ. లు 1000 జరిమానా కూడా విధిస్తారని తెలిపారు. ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలు పోకుండా హెల్మెట్ భద్రత ఉంటుందని అవగాహన కల్పిచారు. ర్యాలీ లో 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీ హరి బాబు, ఎం బాను, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ABN ఆంధ్రజ్యోతి

# హెల్మెట్‌తో ప్రాణాలకు భద్రత




హెల్మెట్ వాడకంపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

**ఉంగుటూరు, జూలై 26 :** రోడ్లపై ద్విచక్రవాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అనుకోని ప్రమాదం జరిగితే ప్రాణాలకు భద్రత కల్పిస్తుందని తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జీవీకేఎస్వీ ప్రసాద్ అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు హెల్మెట్ ఉపయోగంపై అవగాహన కల్పించేందుకు శుక్రవారం ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. సేఫ్టీ ఫస్ట్ హెల్మెట్ మస్ట్, హెల్మెట్ ధరించండి, సురక్షితంగా ఇంటికి చేరండి, నేను నా కుటుంబాన్ని ప్రేమిస్తున్నా, అందుకే హెల్మెట్ ధరిస్తున్నా అనే నినాదాలతో స్థానిక కళాశాల నుంచి ప్రారంభమైన ఈ ప్రదర్శన జాతీయ రహదారి మీదుగా పొట్టిపాడు వరకు కొనసాగింది. ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి.శ్రీహరిబాబు మాట్లాడుతూ, హెల్మెట్ వాడకంపై ద్విచక్రవాహనదారులు అవగాహన కలిగివుండాలన్నారు. ఆగస్టు 1నుంచి హెల్మెట్ ధరించకుండా బైక్‌లు నడిపితే వెయ్యిరూపాయల జరిమానా తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అండర్ ఆఫీసర్ ఎం.భాను పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

# ప్రమాదంలో శిరస్త్రాణమే రక్ష

**హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే:** ద్విచక్ర వాహనదార్లు విధిగా శిరస్త్రాణం ధరించాలని హనుమాన్‌జంక్షన్ ఎస్సై జనార్దన్ సూచించారు. శుక్రవారం సాయంత్రం పెరికీడు వద్ద జాతీయ రహదారిపై ఆయన ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. చాలామంది శిరస్త్రాణం ధరించకపోవడాన్ని గమనించి, వారికి కౌన్సెలింగ్ చేశారు.

**గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే:** మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, ప్రతి ఒక్క చోదకుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ప్రిన్సిపల్ డా.ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.శ్రీహరిబాబు విద్యార్థులకు సూచించారు. ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామా ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం హైవేపై వాహనదారులు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. శిరస్త్రాణం ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలు, రోడ్డు భద్రతా నియమాలపై చోదకులకు అవగాహన కల్పించారు.



ర్యాలీలో విద్యార్థులు

Date : 27/07/2024 EditionName : ANDHRA PRADESH ( AMARAVATI KRISHNA ) PageNo : 04

# హెల్మెట్‌తోనే ప్రాణాలకు రక్షణ : జడ్జి

ప్రజాశక్తి-పెడన : ప్రతిఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని జిల్లా సివిల్ జడ్జి కెవి రామకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని శ్రీ విజయనంద డిగ్రీ కళాశాల నుండి పెడన బస్టాండ్ వరకు విద్యార్థులతో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నిర్వహణపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ముఖ్యంగా టూవీలర్‌పై ప్రయాణం చేసే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలన్నారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల తలకు బలమైన గాయాలయ్యి ప్రాణాలు కోల్పో తున్నారని, అందుకే కచ్చితంగా హెల్మెట్ ధరించాలని వాహనదారులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రావి రాంబాబు, ఆర్ఐ మణికుమార్, విజయనంద కళాశాలల ప్రిన్సిపాల్ ఏ నాగమల్లేశ్వరరావు, కళాశాల డైరెక్టర్లు ఉమ్మిటి విద్యాధరరావు, ఎం శ్రీనివాసరావు నాగేశ్వరరావు, కళాశాల కార్యదర్శి కే జ్యోతి రాజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మొవ్వ :** మొవ్వ మండలం నిడుమోలు గ్రామంలో కూచిపూడి ఎస్ఐ టి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో హెల్మెట్ ఉపయోగాలపై ద్విచక్రవాహనదారులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించకపోతే వేయి రూపాయలు జరిమానా, మూడు నెలలు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి ప్రమాదం జరిగిన పడకుండా తమను తాము కాపాడుకోవాలని ఉషా రామా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జివిఎస్‌కెవి ప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు హెల్మెట్ రక్షణపై వాహన దారులకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల నుండి పొట్టి పాడు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీహరి బాబు, ఎన్ బాను విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్జి రామకృష్ణ




ఉంగుటూరు మండలం ఉషారామ కళాశాలలో...

# సాక్షి

## హెల్మెట్ వినియోగంపై అవగాహన



యువతకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్ఐ గణేష్‌కుమార్




హెల్మెట్‌పై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఉషారామ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

**ఉంగుటూరు:** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఉషారామ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జీవీకేఎస్వీ ప్రసాద్ అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థుల ఆధ్వర్యాన శుక్రవారం తేలప్రోలులో హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనచోదకులు హెల్మెట్ ధరించడం తమ వ్యక్తిగత భద్రతగా భావించాలని సూచించారు. హెల్మెట్ వల్ల రోడ్డు ప్రమాదాల్లో ప్రాణరక్షణ లభిస్తోందని చెప్పారు. అనంతరం తేలప్రోలు నుంచి పొట్టిపాడు వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి.శ్రీహరిబాబు, ఎం.భాను పాల్గొన్నారు.

### మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు

**ఉయ్యూరు:** మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఉయ్యూరు పట్టణ ఎస్ఐ గణేష్ కుమార్ అన్నారు. పట్టణంలో శుక్రవారం వాహన తనిఖీలు నిర్వహించారు. రికార్డులు సక్రమంగా లేని పలు వాహనాలను గుర్తించి జరిమానాలు విధించారు. యువతకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎస్ఐ గణేష్‌కుమార్ మాట్లాడుతూ మైనర్లు వాహనం నడపటం చట్టరీత్యా నేరమన్నారు. వాహనాలు నడుపుతూ మైనర్లు పట్టుబడితే తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తామన్నారు. యువత ట్రిబుల్ రైడ్ చేయొద్దని, హెల్మెంట్ ధరించాలని సూచించారు.


27/07/2024 | Vijayawada(Penamaluru) | Page : 9
Source : https://epaper.sakshi.com/